జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 21-2-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 254 పేజీలు: 4 వెల : రూ.7




పాలకొండలో..

# జగన్నినాదం

* పాలకొండలో మాజీ సీఎం జగన్మోహనరెడ్డి పర్యటన * పాలవలస కుటుంబానికి పరామర్శ * తరలివచ్చిన అశేషజనం * సీఎం సీఎం అంటూ మార్మోగిన పాలకొండ * అభివాదం చేస్తు కేడర్‌లో ఉత్సాహం నింపిన జగన్ * పాలవలస చిత్రపటానికి నివాళి * రాజశేఖరం కుటుంబానికి ఓదార్పు * నగరపంచాయతీ కౌన్సిలర్లు తులసీ మొక్కలంటు జగన్ అభివర్ణన





**పాలకొండ/శ్రీకాకుళం, ఫిబ్రవరి 20(వార్త):** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండలో గురువారం పర్యటన కేడర్‌లో జోష్ నింపింది. ఎన్నికల తరువాత తొలిసారిగా పర్యటించడంతో పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు అక్కడకు చేరుకుని జగన్నినాదాలతో హోరెత్తించారు. అనారోగ్యంతో గత నెలలో మాజీ రాజ్యసభసభ్యుడు, మాజీ జడ్పీ చైర్మన్, వైసీపీ సీనియర్ నాయకుడు పాలవలస రాజశేఖరం కన్నుమూసిన కన్నమూసిన విషయం తెలిసిందే. దీంతో ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు పాలకొండకు ప్రత్యేక హెలికాప్టర్‌లో జగన్ చేరుకున్నారు. అక్కడ నుంచి పాలకొండలోని ఏలాం జంక్షన్ వద్ద వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. రాజశేఖర్ భార్య రుక్మిణమ్మ, కుమారుడు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, కుమార్తె పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతిని జగన్మోహన్‌రెడ్డి ఓదార్చారు. సుమారు గంట పాటు వారి ఇంటి వద్ద ఉన్నారు. జగన్ రాక నేపథ్యంలో ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాలకొండ పట్టణానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. హెలిప్యాడ్ నుంచి పాలవలస రాజశేఖర్ ఇంటి వరకు జగన్ వాహనం ముందు వెనుక జేజేలు పలుకుతూ కదిలారు. మాజీ ముఖ్యమంత్రిని చూసేందుకు ఎప్పటిలాగానే జనం ఎగబడ్డారు. జగన్ కాన్వాయ్ ముందుకు వెళ్లేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. రాజశేఖర్ ఇంటి వద్ద గేటు వేసి ముఖ్యనేతలను, పాలకొండ నగరపంచాయతీ కౌన్సిలర్లను వారిఇంట్లోకి పంపారు. ఈ నేపథ్యంలో పాలకొండ పట్టణంలోని మెయిన్ రోడ్డుపై వాహనాలు భారీగా నిలిచిపోయి.. ట్రాఫిక్ జామ్ అయ్యింది. జగన్ సీఎం అంటు నినాదాలతో హోరెత్తించారు. ఎన్నికల నిబంధనలుండడంతో జగన్ బయట ఎక్కడ మాట్లాడలేదు.


## జగన్‌ను కలిసిన ఉమ్మడి జిల్లా నేతలు

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలకొండ రావడంతో శ్రీకాకుళం, విజయనగరం ఉమ్మడి జిల్లా నేతలందరు పాల్గొన్నారు. మాజీ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ మాజీ సీఎం ధర్మాన కృష్ణదాసు, మాజీ మంత్రులు సీదిరి అప్పలరాజు, పుష్పశ్రీ వాణి, విజయనగరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస్, అరుకు ఎంపీతో పాటు పాలకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి, కళింగ కార్పోరేషన్ మాజీ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్‌తో పాటు పెద్ద ఎత్తున పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్లు తులసీ మొక్క వంటి వారు: జగన్

పాలకొండ నగర పంచాయతీ కౌన్సిలర్లతో దివంగత పాలవలస రాజశేఖర్ ఇంటి వద్ద ముఖాముఖి మాట్లాడిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి వారిని అభినందించారు. కూటమి నేతలు ప్రలోభాలకు లొంగకుండా బలంగా నిలబడ్డారంటూ కొనియాడారు. నాలుగవ సారి వాయిదా పడుతూ వస్తున్న పాలకొండ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికలో కౌన్సిలర్లు వ్యవహరించిన తీరును మాజీ సీఎం ప్రశంసించారు. గంజాయి వనంలో తులసీమొక్కలాంటి వారని కౌన్సిలర్లను జగన్మోహన్ రెడ్డి కితాబు నిచ్చారు. దీంతో వారంత ఆనందించారు.











## టీబీ నిర్మూలనపై అవగాహన



**వంగర, ఫిబ్రవరి 20(వార్త):** మగ్గూరు గ్రామపంచాయతీలో గురువారం టిబి నిర్మూలన కార్యక్రమం చేపట్టి ప్రజలకు హెల్త్, టీబీ సిబ్బంది అవగాహన కల్పించారు. 35 మందికి సంబంధించిన శాంపిల్స్ కలెక్ట్ చేయడం జరిగిందని సిబ్బంది తెలియజేశారు. అనంతరం టిబి రహిత దేశంగా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వారి ద్వారా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైద్యాధికారిని సిహెచ్ జ్యోతి, సర్పంచ్ పోలిరెడ్డి రమేష్, టిబి సూపర్వైజర్ వేణుగోపాల్, ఏఎన్ఎంలు ఇందువదన, ఎం.మాధురి, హెల్త్ అసిస్టెంట్ డి.వెంకన్న, ఎం.ఎల్.హెచ్.పి ఎం భవాని, ఆశ వర్కర్లు బి రమ, బి రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి కార్పొరేట్ సంస్థల చేయూత

**- మార్చి 31లోగా పనులు పూర్తి చేయాలి**

**-కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20(వార్త):** జిల్లాలో మౌలిక సదుపాయాల కల్పనకు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా ఆయా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ముఖ్య ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వివిధ పరిశ్రమలు, పలు కార్పొరేట్ యాజమాన్య ప్రతినిధులతో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచినీటి వసతి, సోలార్ లైట్ల ఏర్పాటు, పాఠశాలలు, కళాశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పన, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ కు తోడ్పాటు, పలాసలో డయాలసిస్ యూనిట్ల నిర్వహణ, జిల్లాలో క్రీడా ప్రాంగణాల నిర్మాణం వంటి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించారు. పనుల అంచనాలను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మార్చి 31లోగా పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని, పూర్తయిన పనుల నిర్వహణ బాధ్యతలను స్థానిక సంస్థలు లేదా సంబంధిత ప్రభుత్వ శాఖలు చేపట్టాలని నిర్ణయించారు. జిల్లా అభివృద్ధికి కార్పొరేట్ సంస్థల సహకారాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ సమావేశంలో న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్, అరబిందో ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, మహాదాన్ అగ్రిటెక్ పొన్నాడ, యునైటెడ్ బెవరేజెస్ రణస్థలం, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి.యస్.యస్.ఎల్ ప్రసన్న, రోడ్లు, భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జాన్ సుధాకర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అధికారులు పాల్గొన్నారు.

# బడి ఋణం తీర్చుకుంటున్న గురువులు



**మందస, ఫిబ్రవరి 20(వార్త):** బహడపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుని, ప్రస్తుతం వేర్వేరు పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న సార భాస్కరరావు, పాపారావు, వల్లభరావు, సుందరరావు, పద్మిని, శ్రీహర్ష ఉదారతను చాటుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన చదువుల తల్లికి తమ వంతుగా సాయం అందించారు. పచ్చదనం, అందం, ఆహ్లాదం, నీడనిచ్చే రూ.5000 వేల పైబడిన వివిధ రకాల మొక్కలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందించారు. నీరు పెట్టుటకు పైప్ కూడా అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఇ.శ్రీనివాసరావు, సహోపాధ్యాయుడు టి.దీనబందు, దీప్తి, కుత్తుం ప్రకాశరావు, శంకర్, శ్రీహర్ష, సీఆర్పీ జానకి రామయ్య పాల్గొన్నారు.

# యువతలో కొరవడిన సమాజ హితం



**సోంపేట, ఫిబ్రవరి 20(వార్త):** యువతే దేశానికివెన్నుముకని, యువత తలచుకుంటే దేన్నైనా ఇట్టే సాధించగలరని, దేశం ముందుకు సాగాలన్న తాము నివసిస్తున్న గ్రామాలు అభివృద్ధి పథంలో పయనించాలన్న యువత పాత్ర కీలకంగా ఉండాలని సామాజిక విశ్లేషకులు అభ్యుదయవాదులు జేడీ లక్ష్మీనారాయణ, జయప్రకాష్ లాంటి సమాజ హితంకోరే వారే కాకుండా చివరికి, రాజకీయ నాయకులు కూడా అనేక సందర్భాల్లో యువ తరాన్ని చైతన్యపరిచేందుకు ఈ వ్యాఖ్యలు చేస్తూనే ఉంటారు. గత కొద్ది కాలంగా యువతలో సామాజిక హితం కొరవడటంతో గ్రామాల్లో అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగటంలేదనే ఆవేదన ఆయా గ్రామాల నుంచి వినిపిస్తుంది .మనిషి మానసిక ఉత్సాహానికి ఆధ్యాత్మిక చింతన ఎంత అవసరమో మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రతకు సామాజిక చింతన అంతకన్నా ఎక్కువ అవసరమనే విషయాన్ని యువత గ్రహించటం లేదే మోనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మనశ్శాంతి కోసం పూజలు చేసుకోవడంలో తప్పులేదు కానీ పూజలకే ప్రాధాన్యత ఇచ్చి సామాజిక పరమైన అంశాలను గాలికి వదిలేయడం సరికాదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈవూరు ఆవూరు అన్న తేడా లేకుండా ఏ వూరు చూసినా ప్రధాన రహదారులు దారుణంగా మారి ప్రమాదాలకు ఆహ్వానించేలా కనిపిస్తున్నా, యువకులు అటు వైపు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న తీరు ప్రశ్నార్థ కంగా మారింది. తాము నివసిస్తున్న గ్రామాలు నుంచి బయట ప్రాంతాలు వెళ్లేందుకు ఉన్న రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలతో రోడ్లు కప్పేస్తున్న గ్రామాల్లో సరైన డ్రైనేజీ లేక అపారశుధ్యం తాండవిస్తున్నా, రోడ్లు పొడవునా గోతులు మయమైనా, అవసరమైన ప్రాంతాలు ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకోకుండా చోద్యం చూస్తూ కూర్చోవడం బాధాకరం. ఇటువంటి సామాజిక పరమైన అంశాలపై ఏమాత్రం దృష్టి పెట్టకపోవడం ఏమిటో యువకులకు అర్థం చేసుకోవాలని పలువర్గాలు కోరుతున్నాయి. విలాసాలకు ఇస్తున్న ప్రాధాన్యత సామాజిక సమస్యలకు ఇవ్వడం లేదనే ఆవేదన ఆయా గ్రామాల పెద్దలు నుంచి వినిపిస్తుంది, మానవత్వమే దైవత్వం అన్న వివేకానందుని మాటలు యువత ప్రేరణగా తీసుకోవాలని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు .ప్రజలకు ప్రత్యక్షంగా ఎదురవుతున్న సమస్యలను ఎందుకు పట్టించుకోకుండా ఉంటున్నారని మేధావి వర్గాలు ప్రశ్నిస్తున్నాయి . గ్రామాలు సమగ్రాభివృద్ధికి కోసం యువకులు అన్ని చోట్లా సంఘాలు ఏర్పాటు చేసుకుని గ్రామాల్లో తలెత్తే ఇబ్బందులను పరిష్కరించడం వంటి కార్యక్రమాలకు ముందు ఉండాల్సిన యువత ఏమీ పట్టించుకోకుండా ఉండటం వల్ల ప్రయోజనం ఏముంటుందని పలువర్గాలు విశ్లేషిస్తున్నాయి. రహదారులు పారిశుధ్యం వంటి కార్యక్రమాలు ప్రభుత్వాలే చేయాలన్న ఆలోచన యువత ముందుగా మానుకోవాలని అన్ని వేళల్లో ప్రభుత్వం అన్ని పనులు చేయడం సాధ్యం కాదని, కొన్ని పనులు చేయడం లో కొంత జాప్యం ఉంటుందని, ఈ క్రమంలో జరగాల్సిన నష్టాలు జరగకముందే యువత ప్రభుత్వంపైనే ఆధారపడకుండా సామాజిక చైతన్యాన్ని కలిగి గ్రామాలు పరిధిలో వారికి ఎదురవుతున్న రవాణా సదుపాయాలు శ్రమదానం తో మెరుగుపరుచుకునే దిశగా ఆలోచన చేయాలని రాజకీయ విశ్లేషకులు అభ్యుదయవాదులు సామాజిక ఉద్యమకారులు కోరుతున్నారు,పదుగురికి మేలు జరిగే పనుల్లోనే దైవత్వాన్ని చూడాలని,యువకులు నిస్తేజంగా ఉంటే పెద్దలు అన్నీ చేయలేరు .ఎవరు చేయాల్సిన పనులు వారే చేయాలి ,నాకెందుకు లే అన్న మనస్తత్వం మానుకోవాలి ,రాజకీయాలకతీతంగా గ్రామాలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. యువత ఇప్పటికైనా మేలుకొని ఎవరి గ్రామాల పరిధిలో వారు సమస్యలు పరిష్కరించుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని,సామాజిక చింతన లేనిదే ఏ సమాజమూ బాగుపడదన్న సత్యాన్ని యువత గుర్తెరగాలని, వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా మీమీ పరిధుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సానుకూలంగా స్పందించి సమాజానికి రోల్ మోడల్ గా ఉండాలని అభ్యుదయ వాదులు సూచిస్తున్నారు. భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచేలా యువజన సంఘాలు పని చేయాలని, ఆ దిశగా ఆలోచించాలని వివిధ వర్గాలు కోరుతున్నాయి.



## కుల వృత్తుల వారికి మౌలిక సదుపాయాలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20(వార్త):** శ్రీకాకుళంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద , రజకులకు ఇచ్చే దో బీలు ,బ్రాహ్మణులకు ఇచ్చే స్థలాలను గురువారం స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి ఉండే మౌలిక సదుపాయాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రజక వృత్తుల వారికి కేటాయించిన దోబిలకు అలాగే బ్రాహ్మణులకు ఇచ్చే స్థలాలకు రహదారి సౌకర్యాలు కల్పించనున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో పారిశుధ్యం మెరుగుపరచ విధంగా చర్యలు తీసుకుంటామని, సమస్యను గుర్తించి వాటి పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తామని అన్ని రకాల సదుపాయాలు వీరికి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## రచయిత్రి బాలసరస్వతికి ఘన సన్మానం



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 20(వార్త):** ఇచ్ఛాపురానికి చెందిన రచయిత్రి శ్రీమత్కందాళ బాలసరస్వతి హైదరాబాద్ లోని వనస్థలిపురం లక్ష్మీగణపతి దేవాలయంలో బుధవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ప్రఖ్యాత ప్రవచనకర్త, పద్మశ్రీ గరికపాటి నరసింహారావు ఘన సన్మానం చేశారు. ఆదిశంకరాచార్యులు విరచిత సౌందర్యలహరిలోని అంశాలను బాలసరస్వతి తన వ్యాసాలలో అద్భుతంగా ఆవిష్కరించారని వక్తలు కొనియాడారు. ఆమెకు పది వేల రూపాయలు, మెమెంటో అందజేశారు. బాలసరస్వతి రాసిన కథలు ఈనాడు ఆదివారం మేగజైన్ లోను, స్వాతి వార, మాస పత్రికల్లోనూ, ఆంధ్రభూమి దిన, వార, మాస పత్రికల్లోనూ, వివిధ డిజిటల్ మాగజైన్లలోనూ ప్రచురితమయ్యాయి.

## మాదక ద్రవ్యాల వినియోగంతో అనర్థాలు




**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 20(వార్త):** పట్టణ పోలీసు స్టేషన్ పరిధి ఏఎస్ పేటలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. సి ఐ ఎం. చిన్నం నాయుడు, టౌన్ ఎస్ఐ ఎం.ముకుందరావు మాదక ద్రవ్యాలు వినియోగంతో కలిగే అనర్థాలు గురించి వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పరిశీలన

**వంగర, ఫిబ్రవరి 20(వార్త):** వంగర మండలంలోని ఎమ్మెస్సార్ పురం, తలగాం, కొప్పరవలస, కొండ చాకరాపల్లి గ్రామాల్లో ఉన్న ఎస్ డబ్ల్యు పి సి షెడ్డులను గురువారం ఈవోపీఆర్డి కెల్ల రామారావు వెరిఫికేషన్ చేశారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు రిపేర్లను వెంటనే పంచాయతీ 15వ ఆర్థిక సంఘం గ్రాండ్ నుంచి ఎస్టిమేట్లు వేసి వెను వెంటనే పనులు చేయవలసింది వారిని ఆదేశించుటమైనదని చెప్పారు. అనంతరంఆయా గ్రామాలలో ప్రజలకు తడి చెత్త మరియు పొడిసెత్త విడివిడిగా ఇవ్వవలసినదిగా పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఆయా గ్రామాలలో గ్రీన్ అంబాసిడర్ ద్వారా తడి చెత్త మరియు పొడి చెత్త విడివిడిగా సేకరించిన షెడ్డు లో తడి చెత్తను వేసి దానిపై పశువుల పేడతో అలికి 40 రోజుల తర్వాత దానిని వర్మీ పిట్లలో వేసి ఎర్రలతో ఎరువులు తయారు చేయవలసిందిగా సూచించడమైనది. ఆ ఎరువును అమ్మి వచ్చిన ఆదాయాన్ని పంచాయితీలకు జమ చేయమని చెప్పారు.




జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా వినాయకం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20(వార్త):** ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా కుడిమి వినాయకం బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన గతంలో పల్నాడు జిల్లాలో రెవెన్యూ డివిజనల్ అధికారిగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచనలు, సలహాల మేరకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హత కలిగిన ప్రతీ ఒక్క లబ్ధిదారునికి అందజేసేలా కృషి చేస్తానన్నారు.




## ఆశ వర్కర్లకు శిక్షణ పూర్తి

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20(వార్త):** శ్రీకాకుళం జిల్లా డి ఎం హెచ్ ఓ ఆఫీస్ నందు ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్, ఢిల్లీ వారిచే అయోడిన్ లోపం వలన ఎటువంటి అనారోగ్యాలు వస్తాయనే దానిపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం పూర్తైనది. శిక్షణ అనంతరం ఆశా వర్కర్లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టీవీ బాలమురళీకృష్ణ ప్రశంసా పత్రాలను అందించారు. ఐ జి టి వంటి సంస్థ జిల్లాలో నాలుగు మండలాలు 40 గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, మిగిలిన మండలాల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆశ కోఆర్డినేటర్ రవిప్రసాద్, డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వాన సురేష్ కుమార్, ఐజిడి జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాసరావు, ట్రైనర్ డాక్టర్ ఎం చైతన్య పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో అన్వేష్ భేటీ



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 20(వార్త): మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డితో రాష్ట్ర పాస్టర్స్ ఫెడరేషన్ కో ఆర్డినేటర్ ఐ టి వింగ్ అధ్యక్షుడు ప్రత్తి అన్వేస్ మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. పాలకొండ పర్యటనలో భాగంగా హెలిపాడ్ వద్ద కలిసారు.స్వాగతం పలికారు. అనంతరం నియోజకవర్గ సమస్యలు వివరించారు.

## కోరం లేక జడ్పీ స్థాయీ సంఘ సమావేశం వాయిదా

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20(వార్త):** జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు ఫిబ్రవరి 20వ తేదీ గురువారం ఉదయం 10.30 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరగాల్సి ఉండగా, కోరం లేకపోవడంతో సమావేశం వాయిదా పడింది. ఈ సమావేశం తిరిగి ఫిబ్రవరి 21వ తేదీ శుక్రవారం అదే సమయంలో జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్.ఎన్.వి. శ్రీధర్ రాజా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫీజు రీయంబర్స్‌మెంట్ .. బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**పలాస, ఫిబ్రవరి 20(వార్త):** పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ ను స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు యు రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపుమేరకు గురువారం పలాస తాసిల్దార్ టి కళ్యాణ్ చక్రవర్తికి పిడిఎస్యు ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 3,500 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలిని,జీవో నెం.77 ను రద్దు చేయాలిని, తల్లికి వందనం పథకాన్ని తక్షణమే అమలు చేసి, ప్రతి విద్యార్థికి 15000 జమ చేయాలిని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2,50,000 ఉద్యోగాలతో పాటు, 50,000 టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలిని, హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి,హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టు లను భర్తీ చేయాలి,శిదిలా వస్తలో ఉన్న భవనాలకు మరమ్మతులు వెంటనే చేపట్టాలి, నూతన భవనాలు నిర్మించాలిని యూజీసీ డ్రాఫ్ట్ సవరణ ను కేంద్రం ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ-క్రాప్, భూసర్వేపై దృష్టి సారించాలి

**- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**ఆమదాలవలస, ఫిబ్రవరి 20(వార్త):** ఈ-క్రాప్, భూసర్వే సహా, రానున్న రబీ పంటలపై దృష్టి సారించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. గురువారం ఆముదాలవలస మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. రబీ పంటల స్థితిగతులు, ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియ, భూసర్వే పురోగతిపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు. టీ. జొన్నవలస రైతు సేవా కేంద్రం పరిధిలోని సంతకొత్తవలస రెవెన్యూ గ్రామంలో కలెక్టర్ రబీ పంటలను పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి పంటల సాగు, దిగుబడి, ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. మునగవలస పంచాయతీ దన్నానపేట, సంతకొత్తవలస గ్రామాల్లో ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైతుల వివరాల నమోదు, పంటల నమోదు ప్రక్రియను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రామచంద్రాపురం పంచాయతీ ఆనందపురంలో భూసర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. భూముల రీసర్వే, హద్దుల గుర్తింపు, రికార్డుల నవీకరణపై అధికారులతో చర్చించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి కె. త్రినాథ స్వామి, సహాయ వ్యవసాయ సంచాలకులు బగ్గ రజనీ, మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహన్ రావు, తహసీల్దార్ రాంబాబు, ఇతర రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించి, రైతులకు సకాలంలో సేవలు అందించాలని ఆదేశించారు.

# శ్రీకాకుళాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20(వార్త):** శ్రీకాకుళం పట్టణంలో మౌలిక సదుపాయాలు చాలా తక్కువగా ఉన్నాయని అందువల్ల అభివృద్ధి ప్రధాని లక్ష్యంగా పనిచేస్తున్నామని మరింత సర్వాంగ సుందరంగా పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తానని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు.

పట్టణంలోని న్యూ కాలనీ వాసులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూ కాలనీ వాసులంతా ఎమ్మెల్యేకు సత్కరించారు . ఎంతో ప్రతిష్టాకరమైన జిల్లాకు పేరు తీసుకువచ్చే అరసవెల్లి రథసప్తమి వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించడంలో అత్యంత కీలక పాత్ర పోషించారని ఈ ఉత్సవాలు రాష్ట్ర పండగ జరపడం జిల్లా ప్రజలకు ఎంత గొప్ప విషయం అని న్యూ కాలనీ వాసులు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా, పట్టణం అభివృద్ధి పథలో నడుస్తుందని న్యూ కాలనీవాసులు ప్రశంసించారు

ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల అభిమానం పట్టణానికి మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వాటి నియంత్రంచవలసిన అవసరం ఉందని తెలిపారు. న్యూ కాలనీ అంటే పట్టణానికే ఎప్పుడు కొత్తదనంగా ఉండాలని ఆ విధంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు అంతేకాకుండా నిరంతరం ప్రజల సమస్యలు పరిష్కరించడం పట్టణ అభివృద్ధి ప్రత్యేక దృష్టి పెట్టడం తమ ముందు ఉన్న ప్రధాన సమస్యలను వాటిని అధిగమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళలూ.. మైక్రో ఫైనాన్స్ బారిన పడొద్దు

**-ఏపీఎం పైడి కూర్మారావు**



**మందస, ఫిబ్రవరి 20(వార్త):** స్వయం శక్తి సంఘాల మహిళలు ఎట్టి పరిస్థితుల్లోనూ మైక్రో ఫైనాన్స్ సంస్థలు బారిన పడ వద్దని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు మహిళలకు అవగాహన కల్పించారు.

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గిరిజన పంటలకు వేల్యూ ఎడిషన్ చేసి గిట్టుబాటు ధరతో పాటు ఆదిక ఆదాయం పొందే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వన్ దన్ వికాస కేంద్రానికే మీ పంటలను అమ్మకం చేయాలని తెలిపారు. పిడిమందస గ్రామ పంచాయతీలోని సవరమధ్య గ్రామములో వీవో ప్రెసిడెంట్ బాలక విజయశ్రీ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఉన్నతి రికవరీ కోసం వీ.వో. పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గిరిజన గ్రామాలలో గల రైతులు మరియు మహిళలు పండించిన జీడిపిక్కలను విడివికే ద్వారా ప్రాసెసింగ్ చేయించుకొని తద్వారా గిట్టుబాటు ధరతో పాటు అధిక ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. మహిళలు అధిక వడ్డీ మైక్రో ఫైనాన్స్ సంస్థల బారిన ఎట్టి పరిస్థితుల్లోనూ పడకుండా, స్వయం శక్తి సంఘం, గ్రామ/మండల సమాఖ్య సేవలను కట్టుబాటులను పాటిస్తూ, సక్రమంగా వినియోగించుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఉన్నతి లబ్ధిదార్లు, వీవోఏ లక్ష్మీకాంతంతో పాటు వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20(వార్త):** అంపోలులో ఉన్న మహాత్మా జ్యోతి బాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం (బాలురు) 2025-26 విద్యా సంవత్సరానికి జూనియర్ ఇంటర్మీడియట్, 5వ తరగతి, బ్యాక్‌లాగ్ (6, 7, 8, 9 తరగతులు) ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అర్హులైన బాలురు, బాలికలు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేయడానికి చివరి తేదీ మార్చి 15. జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20న ఉంటుంది. 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 27న, ఇతర బ్యాక్‌లాగ్ ప్రవేశ పరీక్ష (6, 7, 8, 9 తరగతులు) 28న జరుగుతాయి. ఆసక్తిగల విద్యార్థులు https://mjpapbcwreis.apcfss.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మరింత సమాచారం కోసం 9618880991ను సంప్రదించవచ్చు.

# జేసీఐ సేవలు కొనసాగించాలి

**- ఎమ్మెల్యే గొండు శంకర్**

**-నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం**

**- అధ్యక్షునిగా కూన అల్‌కుమార్,**

**కార్యదర్శిగా ఉషారాణి ఎన్నిక**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20(వార్త):** సమాజ సేవతో పాటు యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ అందిస్తున్న సేవలు అమోఘమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని కృష్ణాపార్కు జంక్షన్‌లో ఉన్న రోయల్‌ప్లాజా ఫంక్షన్ హాల్‌లో జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం మెయిన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం వ్యవస్థాపక అధ్యక్షుడు జామి భీమశంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగింది. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శంకర్ మాట్లాడుతూ సమాజసేవే పరమావధిగా జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం మెయిన్ పనిచేస్తోందనిచెప్పారు. నలభై ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. జేసీఐ వ్యవస్థాపకుడు భీమశంకర్ మాట్లాడుతూ సంస్థ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. మున్ముందు మరింతగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. జేసీఐ అధ్యక్షులు కూన అనిల్‌కుమార్ మాట్లాడుతూ తాను జేసీఐ పట్ల ఎంతో నిబద్ధతతో చేస్తున్న సేవా కార్యక్రమాలను మెచ్చి డాక్టర్ జామి భీమశంకర్ రెండోసారి తనకు అధ్యక్షునిగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్‌లో కూడా కార్యవర్గ సభ్యులందరితో సమన్వయం చేసుకుంటూ జేసీఐ ఏర్పరుచుకున్న లక్ష్యాలను సాధించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా 100 రోజుల్లో వంద మొక్కలు నాటడం, ఆత్మహత్యల నివారణ, రోడ్డు భద్రతా నియమాలు, రక్తదాన శిబిరాలు, అవయవ దానంపై అవగాహన కార్యక్రమాలకు సంబంధించి తీర్మాణాలు చేస్తూ పోస్టర్లను జేసీఐ ప్రతినిధులు ప్రారంభించారు. అనంతరం జేసీఐ శ్రీకాకుళం నూతన అధ్యక్షునిగా కూన అనిల్ కుమార్, కార్యదర్శిగా తమ్మినేని ఉషా రాణి, కోశాధికారిగా బొడిగి మధు, ఉపాధ్యక్షులుగా జామి హరీష్, వై. హేమంత్, ఆర్.శ్రీనివాసరావు, జె.కళ్యాణి, టి.మణికంఠ, సంయుక్త కార్యదర్శులుగా కె.జయకృష్ణ, ఐ.లావణ్య, సాయికృష్ణ, డైరెక్టర్లుగా జె.కృష్ణకాంత్, స్వాతి, డా.సింధూర, ఎ.సంతోష్, ఎం. పోషక కుమార్, ప్రభాసూర్య, పీఆర్ మార్కెటింగ్ ఆకుల కృష్ణ, పద్మభూషణ్ సాయి, శివతేజ, ట్రైనింగ్ ఏరియా రాజశేఖర్, జె.మనీష్, కల్చరల్ ఏరియా ఆర్. జగదీష్, డి.నరేంద్ర, మెడికల్ ఏరియా కె.కిరణ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జేసీఐ ప్రతినిధులు జోన్ అధ్యక్షులు ఎ.సంతోష్ శివకుమార్, జాతీయ మాజీ కోఆర్డినేటర్ వి పవన్‌కుమార్, జోన్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, జోన్ కో- ఆర్డినేటర్ బెందాళం వరలక్ష్మి, శివకుమార్, టీడీపీ నాయకులు అంధవరపు సంతోష్, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్, నటుకుల మోహన్, జేసీఐ కో లామ్ ప్రెసిడెంట్స్ అర్జున్, ప్రవీణ్, రమ్య, ఉమేష్,శ్రావణ్,రాజగోపాల్, వెంకటరమణ, శ్రీనివాస్, పొన్నాడ రవికుమార్, దూసి సంతోష్, జోన్ ఆఫీసర్స్ దిలీప్, ప్రవీణ్, మణికంఠ, మణిశర్మ, ట్రాఫిక్ జామ్ శ్రీను, శాసపు జోగినాయుడు, గేదెల ఇందిరాప్రసాద్ పాల్గొన్నారు.

# నాణ్యమైన, రుచికరమైన పదార్థాలు అందించాలి

**-హెూటల్స్ యజమానులతో**

**కమిషనర్ రామారావు**



**పలాస, ఫిబ్రవరి 20(వార్త):** హెూటల్స్ యజమానులు నాణ్యమైన రుచికరమైన పదార్థాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని పలాస మున్సిపల్ కమిషనర్ నరిపేనా రామారావు అన్నారు. గురువారం పలాస- కాశీబుగ్గ పురపాలక సంఘంలో పరిధిలోని అన్ని హెూటల్స్, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల యజమానులతో పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గారి అధ్యక్షతన సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా హెూటల్ యజమానులు అందరూ కూడా ఫుడ్ క్వాలిటీని, ఫుడ్డు పరిమాణాన్ని ఖచ్చితంగా పాటించవలెనని, తిను పదార్థములు యొక్క స్టాండర్డ్ రేట్లు మెయింటైన్ చేయవలసిందిగా కమిషనర్ కోరారు. ప్రతి హెూటల్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పరిసరాలను శుభ్రంగా ఉంచి అన్ని హెూటల్స్ కూడా ఒకే రకమైన రేట్లు నిర్వహించవలసిందిగా కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే అన్ని రకముల పథకములను వినియోగించుకొనుటకుగాను ఎం ఎస్ ఎం ఇ సర్వేలను అందరూ హెూటల్ యజమానులు తప్పనిసరిగా చేయించుకొనవలసిందిగా కోరారు. జంట పట్టణాలలో లైసెన్స్ పొంది ఉన్న హెూటల్‌లలో ప్రజారోగ్యం దృష్ట్యా ప్లేట్లను, కిచెన్లను పరిశుభ్రంగా ఉంచాలి . ఒకసారి వాడిన వంట నూనెను మరలా వాడవద్దు. స్వచ్ఛమైన పదార్థాలతో ఆహారాన్ని తయారు చేయాలి. ఈ స్టాండర్డ్ నియమాలను ఎవరైనా పాటించకపోతే సదరు హెూటల్ యజమానిపై మున్సిపల్ చట్టం ప్రకారం మరియు ఫుడ్ సేఫ్టీ చట్టం ప్రకారము తగ చర్యలు తీసుకొనబడును. అలాగే కొన్ని కొన్ని హెూటల్స్ నుండి వచ్చే పొల్యూషన్ వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ప్రజల నుండి పలు ఫిర్యాదులు అందుతున్నందున సదరు హెూటల్ యజమానులు పొల్యూషన్ లేకుండా చూడవలెనని కమిషనర్ సూచించారు. ప్రతి హెూటల్ లోపల బయట టాయిలెట్స్, వాష్రూమ్స్ ఖచ్చితంగా ఉండి తీరాలని వాటిని పరిశుభ్రంగా మైంటైన్ చేయాలని సూచించారు. ప్రజల ద్వారా వచ్చే అన్ని రకముల ఫిర్యాదులు, ఇకముందు రాకుండా ఉండుటకు గాను హెూటల్లో తగు రీతిలో నాణ్యత గల భోజనం ను ప్రజలకు అందించవలసిందిగా పలాస మున్సిపల్ కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో హెూటల్ యజమానులు, రెవిన్యూ అధికారి ప్రభాకర్ రావు, టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాద రావు గారు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు, శానిటేషన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# అవినీతిని ఎత్తి చూపితే..ఆయనకు కోపమొచ్చింది..!

**-మీడియా పై మండిపడ్డ**

**పలాస తహసీల్దార్**

**-మీ రాతలకు భయపడను?**

**-బదిలీ లేక సస్పెండ్ చేయగలరంటూ చిందులు**



**పలాస, ఫిబ్రవరి 20(వార్త):** పలాస తహశీల్దార్ రూటే సెపరేట్... తానే రాజు తానే మంత్రి అన్న చందంగా క్రింది స్థాయి అధికారుల చేసిన అవినీతి అడుగులకు మడుగు లొత్తుతున్నారని పట్టణ ప్రజలు కోడై కూస్తున్నారు.తహశీల్దార్ కార్యాలయం పై కథనాలు రాస్తారా...అంటూతనను కలిసిన జర్నలిస్టల పై అగ్రహంతో కాసింత వ్యంగంగా మాట్లాడటంతో అక్కడకు వచ్చిన పాత్రికేయులు అవాక్కు అయ్యారు.సార్.. మీ ఆఫీస్ లో జరుగుతున్న పలు అవినీతి ఆరోపణలతో వార్త కథనాలు వచ్చాయి ఈ సమస్య మీ దృష్టికి వచ్చిందా.? అని అడిగినవిలేకరులపై పలాస తహసీల్దార్ మండిపడ్డారు.మీరు కథనాలు రాస్తే నాకేమి నష్టం జరగదు.అయితే ట్రాన్సఫర్ లేక సస్పెండ్ చేయగలరు అంతే కదా... ఏమి రాసుకుంటారో రాసుకోండని తహసీల్దార్ అగ్రహం వ్యక్తం చేయడంపై అక్కడకు వెళ్లిన విలేకరులు మౌనం వహించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఆఫీస్ లో జరుగుతున్న అవినీతిని జర్నలిస్టులు వెలుగు తీసి అధికారులు పారదర్శకంగా ఉండాలని కథనాలు రాస్తుంటే....ఆ కథనాలలో వాస్తవం గ్రహించ కుండా అవినీతి పరులను వెనుకేసు కొచ్చిన తహశీల్దార్ దుర్నీతి పరిక్షించాల్సిన సమయం ఆసన్నమైంది.క్రింది స్తాయి అధికారులు అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వారిని దారిలో పెట్టాల్సిన తహశీల్దార్ తమ కార్యాలయంలో ఉన్న వారంతా సుద్దులు అని చెప్పడం పై పట్ణ ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. విలేకరులపై విరుచుకుపడి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం ఇక్కడున్న పలాస తహసీల్దార్ కే చెల్లుతుందిమని చెప్పకతప్పదు. పలాస తహశీల్దార్ కనుసన్నల్లో అవినీతి రాజ్య మేలు తుందని తెలుస్తోంది. జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని నిజా నిజాలు వెలుగు లోకి తేవాలని స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.




## మున్సిపల్ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

**పలాస, ఫిబ్రవరి 20(వార్త):** పారిశుధ్య పనులు పరిశీలనలో భాగంగా కాశీబుగ్గ ఎంపీడీఓ ఆఫీసు రోడ్డులో భాష్యం స్కూలు వద్ద రోడ్డు పారిశుధ్యం పనులు గురువారం పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు పరిశీలించారు. కాశీబుగ్గ 14 వ వార్డు భగవతి థియేటర్ ఎదురుగా బ్లాక్డ్ డ్రైన్ ను దగ్గర ఉండి క్లియర్ చేయించారు. కాశీబుగ్గ 13వ వార్డు పాత బస్టాండ్ లో గార్బేజ్ ను లిఫ్ట్ చేయించరు. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో అనునిత్యం పబ్లిక్ తో రద్దీగా ఉండే కాశీబుగ్గ మున్సిపల్ పాత బస్టాండ్లో గత కొన్నేళ్లుగా పేరుకుపోయిన గార్బేజ్ ను ప్రజా ఆరోగ్య దృశ్య క్లియర్ చేయించి మిక్స్ బ్లీచింగ్ ను పిచికారి చేశారు. 1వ వార్డు మొగిలిపాడు జంక్షన్ లో ఆక్రమణలను తొలగించవలసిందిగా ఆక్రమణదారులతో మాట్లాడి అవగాహన కల్పించారు. కాశీబుగ్గ పాత బస్టాండ్ రోడ్ లో గల అన్న క్యాంటీన్, రోజువారి తనిఖీల్లో భాగంగా ఉదయం కూడా బ్రేక్ ఫాస్ట్ టైంలో తనిఖీ చేశారు. టిఫిన్స్ గాని, ప్యూరిఫై డ్రింకింగ్ వాటర్ గానీ, క్వాలిటీ క్వాంటిటీ గాని, వెలుపల బయట శానిటేషన్ గాని బాగున్నాయి అని, పబ్లిక్ ఫీడ్ బ్యాక్ కూడా బాగుందిని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరరావు, ఉదయపాత్రో తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



**పలాస, ఫిబ్రవరి 20(వార్త):** శిక్షణ కార్యక్రమాలను అంగన్వాడీ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని పలాస మండల ప్రత్యేక అధికారి డాక్టర్ చంద్రశేఖర రావు అన్నారు. కాశీబుగ్గ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు కాశీబుగ్గ ఉన్నత పాఠశాలలో ఈనెల 18 నుంచి నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక అధికారి చంద్రశేఖర రావు విచ్చేసి మాట్లాడారు. పిల్లలు పుట్టినప్పటినుంచి అంగన్వాడీ కార్యకర్తల పర్యవేక్షణలో ఉంటారని వారి అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు . పిల్లల్లో ఆరోగ్యం, విద్య, వికాసం పెంపొందించడానికి కృషి చేయాలి అన్నారు. ఐసిడిఎస్ పివో పార్వతి, ఎంఈఓలు శ్రీనివాసరావు, సత్యం, ఆర్ పి సంతోష్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్లు గంగమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## పోరుకు కార్మికుల సిద్ధం కావాలి


**పలాస, ఫిబ్రవరి 20(వార్త):** ఆప్ కాస్ రద్దు చేసి మున్సిపల్ కార్మికులను మళ్ళీ కాంట్రాక్టర్ల కబంధ హస్తాలకు అప్పగించే కుట్ర ప్రభుత్వం చేస్తున్నదని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ బలరాం సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి లు ధ్వజమెత్తారు. ఆప్ కాస్ రద్దు చేసి కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్మికులు పర్మినెంట్ పోరుకు సిద్ధం కావాలని కోరారు. గురువారం స్థానిక మనకినమ్మ గుడి ఆవరణలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్మికుల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా వారు హాజరై మాట్లాడారు. మళ్ళీ కాంట్రాక్టు విధానానికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని, పర్మినెంట్ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, వినతిపత్రాలు సమర్పించడం, పోస్ట్ కార్డు ఉద్యమం, నల్ల బ్యాడ్జిల నిరసన, ధర్నా వంటి ఆందోళనలు దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. గత సమ్మె కాలంలో ఇచ్చిన హామీలుకు జి ఓ లు ఇవ్వకుండా కార్మికులకు ప్రభుత్వం ఇబ్బందికి గురి చేస్తుందని అన్నారు. ఈ నిరసనల అనంతరం సమస్యలు పరిష్కారం కాకపోతే చలో అసెంబ్లీ కి కూడా సిద్ధం కావాలని కోరారు. రేపటి నుండి నిరసనలు ప్రారంభం అవుతాయని వివరించారు. సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు సి హెచ్ మురగన్,యూనియన్ నాయకులు కె వెంకటి,బి కుర్మారావు, యస్ రమేష్, బాలక్రిష్ణ, యస్ శంకర్, తిరుపతి, భాస్కర్, గులాబీ, సీతమ్మ, శకుంతల, ప్రకాష్ ముఖి, త్రివేణి, తో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

# దేవదేవుడు.. వాసుదేవుడు

* కనులపండువగా బ్రహ్మోత్సవాలు
* కల్పవృక్షవాహనంలో ఊరేగిన స్వామి
* వైభవంగా లక్ష్మీదేవి పూజ




మందస, ఫిబ్రవరి 20(వార్త): వాసుదేవస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆలయం పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక చోటు చేసుకుంది.

స్వామివారి కల్యాణం శుక్రవారం జరుగనుండడంతో భక్తులు ఇప్పటికే పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ప్రధాన అర్చకులు గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులతో పాటు వేదపండితులు మంత్రోచ్ఛాణలతో శాస్త్రోక్తంగా పూజలు చేస్తున్నారు. సమస్త ప్రాణకోటికి మూలాధారం శ్రీమన్నారాయణుడేనని, నారాయణ మంత్రమే శ్రీరామరక్షని శ్రీత్రిదండి దేవనాథ రామానుజ జీయర్స్వామి భక్తులనుద్దేశించి ఆలయ ఆవరణలోని వేదికపై వారు మాట్లాడుతూ భగవత్సంకల్పముతో మానవజాతి ముందుకు వెళ్తాందని, ప్రతీ ఒక్కరూ శ్రీమన్నారాయణుడిని భక్తితో కొలవాలన్నారు. ఆధ్యాత్మిక చైతన్యంతోనే సామాజిక అభివృద్ధి చెందుతుందని, గోష్టులంతా కలసి నిర్వహిస్తే భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. ఉదయం 9గంటలకు యాగశాలలో విశేష హెూమములు, పారాయణలు, వేదికపై పండితులు, జీయర్స్వాముల ఉపన్యాసములు, కల్పవృక్ష వాహనసేవ, లక్ష్మీపూజ కార్యక్రమాలు జరిగాయి. బెజ్జిపుట్టుగకు చెందిన పొందల శ్రీనివాస్ బృందంతో భక్తిరంజని జరిగింది. సాయంత్రం మందసకు చెందిన శ్రీసాయిమెహర్ నృత్య కళానికేతన్ కళాకారుల కూచిపూడి నృత్య ప్రదర్శనకు ప్రేక్షకులు కనువిందు చేశారు. సాయంత్రం 6 గంటలకు హంసవాహన, గజవాహన సేవలు, ఎదుర్కోలు ఉత్సవం ఘనంగా జరిగాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు తరలివస్తున్న భక్తజనులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి ప్రసాదాన్ని భక్తులు అందరికి అందజేశారు.











Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546